భరోసా లేని బతుకులు
పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు
తనువు చాలిస్తున్న వలస కార్మికులు 7
పాశమైలారం, మేడ్చల్ ఘటనలతో ఉలిక్కిపాటు
అధికారులకు పట్టని కార్మికుల రక్షణ

న్యూఢిల్లీలో బోనాల వైభవం

» హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


ఉత్సవాల్లో స్పీకర్ ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా

వికారాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో లాల్ దర్వాజ బోనాల ఉత్సవాలను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరయ్యారు. వారితో పాటు తెలంగాణ లెజిస్లేటివ్ సెక్రటరీ నరసింహాచార్యులు పాల్గొన్నారు. తెలంగాణ భవనలోని శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయంలో నిర్వహించిన బోనాల కార్యక్రమం సంప్రదాయబద్ధంగా సాగింది. స్పీకర్, చైర్మన్లకు సాంప్రదాయ పద్ధతుల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, కళాకారులు స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డాక్టర్ శశాంక్ గోయల్, భవన్ అధికారులు, సిబ్బంది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పారిశుధ్యంపై శ్రద్ధ అవసరం

» జిల్లా పంచాయతీ అధికారి జయసుధ


రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో జయసుధ

చౌడాపూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యంపై శ్రద్ధ చూపాలని జిల్లా పంచాయతీ అధికారి జయసుధ సూచించారు. ఆమె బుధవారం చౌడాపూర్ మండలంలో పర్యటించారు. స్థానిక గ్రామ పంచాయతీతో పాటు మక్త వెంకటాపూర్ పంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి పారిశుధ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై తెలుసుకున్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి సోమలింగం, మండల పంచాయతీ అధికారి రాజీరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వానాకాలం సాగు అయోమయంగా మారింది. ముందస్తు మురిపించిన వరుణుడు.. ఆ తర్వాత కనుమరుగయ్యాడు. దీంతో సాగు పనులు ముందుకు సాగక రైతన్న దిగాలు చెందాడు. జూన్ నెల ఆసాంతం వానలు లేక పొలం పనులు చేపట్టలేదు. ఆరేళ్లలో ఎప్పుడూ లేనంత లోటు వర్షపాతం నమోదైంది. కొన్నిచోట్ల ముందస్తు వానలకు వేసిన పంటలు వాడు ముఖం పట్టాయి. దీంతో చేసేదేమీ లేక మేఘాల వైపు చూస్తూ వానల కోసం ఎదురుచూశాడు. జూలై నెలలోనైనా వానలు కురువకపోతాయా అని గంపెడాశలు పెట్టుకున్నాడు. ఎట్టకేలకు ఈ నెల ఆరంభంలోనే వర్షాలు కురుస్తుండటంతో అన్నదాత మోములో ఆనందం వచ్చింది. వానలు ఇలాగే కొనసాగితే ఈ సీజన్ పంటలకు డోకా ఉండదని రైతులు పొలం బాట పట్టారు.



ఆశల సాగు!

జూలై పైనే అన్నదాత గంపెడాశలు

- ఆరంభంలో మురిపించిన మేఘం
- ఆ తర్వాత ముఖం చాటేసిన వరుణుడు
- జూన్‌లో భారీ లోటు వర్షపాతం
- ఆరేళ్లలో కనిష్ఠంగా కురిసిన వానలు
- ఉమ్మడి జిల్లాలో 30శాతం దాటని సాగు
- ప్రస్తుతం విస్తారంగా వర్షాలు
- ఊపిరి పీల్చుకుంటున్న రైతులు

జూన్‌లో లోటు వర్షపాతం

జిల్లా	లోటు వర్షపాతం
రంగారెడ్డి	25
వికారాబాద్	44
మేడ్చల్	75

జిల్లాల వారీగా పంటల సాగు

జిల్లా	సాగు శాతం
రంగారెడ్డి	28
వికారాబాద్	26
మేడ్చల్	8

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

ముందస్తు మురిపించిన రుతుపవనాలు ఆ తర్వాత కనుమరుగయ్యాయి. వానాకాలం ఆరంభమై నెలరోజులు దాటినా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పంటల సాగు అంతంత మాత్రంగానే ఉంది. జూన్‌లో భారీ లోటు వర్షపాతం నమోదు కావడంతో కొన్ని ప్రాంతాల్లో పంటలసాగు ఆందోళన కలిగిస్తోంది. అనేక చోట్ల ఇంకా దుక్కులు కూడా పూర్తికాలేదు. రైతాంగం విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకున్నప్పటికీ వర్షాలు లేకపోవడంతో వ్యవసాయ పనులు ముందుకు సాగలేదు. గడిచిన ఆరేళ్లతో పోలిస్తే గత జూన్ నెలలో కనిష్ఠంగా వర్షపాతం నమోదు కావడమే ఇందుకు కారణం. దీంతో రైతులంతా జూలై పైనే ఆశలు పెట్టుకున్నారు. జులై నెల ఆరుతడి పంటలు వేసుకునేందుకు అనుకూలమైన సమయం. ఈ నెలలో కురిసే వర్షాలపైనే ఆరుతడి పంటలు భవిష్యత్ ఆధారపడి ఉంటుంది. గత జూన్ నెలలో మేడ్చల్ జిల్లాలో 75శాతం లోటు వర్షపాతం నమోదు కాగా, వికారాబాద్ జిల్లాలో 44శాతం, రంగారెడ్డి జిల్లాలో 25 శాతం సగటు కంటే తక్కువ వర్షం కురిసింది. జూన్ నెలలో పట్టుమని పది రోజులు కూడా వర్షాలు కురవలేదు. అనేక మండలాల్లో 25 రోజులకుపైగా అసలు వర్షపాతమే నమోదు కాలేదు. రంగారెడ్డి జిల్లాలో జూన్ మొదటి వారంలో మినహా మిగతా రోజుల్లో వర్షాలు పడలేదు. గండిపేటలో అత్యధికంగా 87శాతం లోటు వర్షపాతం నమోదైంది. అలాగే కొందుర్గు, కొత్తూరు, చేవెళ్ల, శంకర్‌పల్లి, రాజేంద్రనగర్, శంషాబాద్, కందుకూరు, కడ్తాల్, కేశంపేట, అబ్దుల్లాపూర్, హయత్‌నగర్, సరూర్‌నగర్, బాలాపూర్ మండలాల్లో 35శాతానికి మించి

మిగతా 7వ పేజీలో...

గత ఆరేళ్లలో రంగారెడ్డి జిల్లాలో జూన్ నెల వర్షపాతం (మి.మీ)

సంవత్సరం	జూన్‌లో వర్షపాతం
2020	155
2021	90
2022	126
2023	82
2024	97
2025	73


ముసురుకున్న వాన..!

గడిచిన 24 గంటల్లో మంగళపల్లిలో 57.3 మిల్లీమీటర్లు నమోదు

రంగారెడ్డి అర్బన్/యాచారం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాను ముసురు వాన వీడడం లేదు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇప్పటికే చెలకల్లో మొలకెత్తిన మొక్కలు జీవం పోసుకున్నాయి. విత్తనాలు విత్తని రైతులు ఆ పనుల్లో బిజీ అయ్యారు. ముసురు వానకు అంతర్గత రోడ్లన్నీ బురదమయంగా మారాయి. శంకర్‌పల్లి మండలం ఫత్తేపూర్ బ్రిడ్జి కింద రోడ్డుపై

మిగతా 7వ పేజీలో...


తుక్కుగూడలో కురుస్తున్న ముసురు


కులగణన సర్వే వివరాలను నమోదు చేస్తున్న ఆపరేటర్(ఫైల్)

మా పారితోషికం ఇవ్వరా?

» 8 నెలలుగా ఎదురుచూస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు
» కులగణన సర్వేలో డేటా ఎంట్రీ చేసిన నిరుద్యోగులు

తాండూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): కులగణనలో భాగంగా ఇంటింటి సర్వే వివరాలను కంప్యూటీకరించిన కంప్యూటర్ ఆపరేటర్లు పారితోషకం అందక 8 నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రాత్రింభవళ్లు పని చేయించుకున్న అధికారులు తమకు రావాల్సిన కొద్దిపాటి డబ్బులు ఇవ్వకుండా నెలల తరబడి తిప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా చెల్లించాలని లేకపోతే ఆందోళన చేపడతామని ఆంధ్రజ్యోతితో వాపోయారు. సర్వేలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులకు, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్పీలకు ఇతర సిబ్బందికి కులగణన సర్వే రెమ్యునరేషన్ చెల్లించి, కంప్యూటర్ ఆపరేటర్లకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇచ్చే రెమ్యునరేషన్‌లో రూ.లక్ష కోత

ఏడు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా కులగణన జరిగింది. సర్వేలో భాగంగా తాండూరు పట్టణంలో డేటా ఎంట్రీ చేసేందుకు సుమారు 30 మంది యువకులకు అవకాశం కల్పించారు. అయితే సర్వే చేసి 20 వేల ఫామ్స్‌ను నింపడంతో పాటు ఇతర పనులను తమ సొంత ల్యాప్‌ట్యాప్‌లో పూర్తి చేశారు. వీరికి ఒక్కొక్క ఫామ్ పూర్తి చేస్తే రూ.30 చొప్పున రోజువారీ కూలి లెక్కన చెల్లిస్తామని వారితో పని చేయించుకున్నారు. పని చేసి ఇప్పటికి 8 నెలలు కావస్తున్నా డబ్బులు మాత్రం చెల్లించడం లేదు. సర్వే సమయంలో ఇస్తానని చెప్పిన రూ.30 నుంచి రూ.5 చొప్పున

మిగతా 8వ పేజీలో...

నెలలుగా ఎదురుచూస్తున్నాం



మేము దాదాపు 20 రోజుల పాటు ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమంలో డాటా ఎంట్రీ చేశాం. కానీ మాకు ఇవ్వాల్సిన కొద్దిపాటి పారితోషికం నేటికీ ఇవ్వలేదు. 7 నెలలుగా ఎదురుచూస్తున్నాం. మున్సిపల్ కమిషనర్ వద్దకు పలుమార్లు వెళ్లి డబ్బుల గురించి అడిగితే ఉన్నతాధికారులకు నివేదించామని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిచి వెంటనే చెల్లించాలి. లేకపోతే ఆపరేటర్లందరం ఆందోళన చేపడతాం.

-దినేశ్ రాథోడ్, కంప్యూటర్ ఆపరేటర్, తాండూరు



కుల గణన సర్వే ఫాం



ఆధునిక పద్ధతితో అధిక దిగుబడి

పసుపు సాగులో సబ్సిడీకి దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రైతులు ఆధునిక పద్ధతులను ఉపయోగిస్తే దిగుబడి మెరుగువతుందని జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎం.ఎ. సత్తార్ సూచించారు. పసుపు సాగుకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం ఎకరాకు రూ.16,000 సబ్సిడీ అందిస్తుందన్నారు. ఇందుకోసం రైతులు తమ ఆధార్, పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ ఖాతా పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో పసుపు సాగులో రైజ్డ్ బెడ్ పద్ధతి, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్‌ను రైతులు వినియోగిస్తున్నారన్నారు. ఈ విధానంలో నీటి వినియోగం 40-50 శాతం వరకు తగ్గుతుందన్నారు. దీనికితోడు భూసారం మెరుగవడం, కూలీల వ్యయం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉన్నాయన్నారు. సాగులో ప్రధానంగా గాలి, తెగులు, కుళ్ల, షూట్ బోరర్, ఎరుపు సాసరు వంటి సమస్యలు వస్తున్నాయన్నారు. వాటికి తగిన నివారణ పద్ధతులు సూచించబడ్డాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆపరేషన్ ముస్కాన్ షురూ

జిల్లాలో ఆరు బృందాలతో తనిఖీలు

» రెండు టీంలు రాచకొండలో, నాలుగు బృందాలు సైబరాబాద్ కమిషనరేట్‌లో పరిశీలన
» చదువుతో పాటు ఉపాధి కల్పించేలా చర్యలు » బాల కార్మికులులేని జిల్లాగా మార్చడమే లక్ష్యం



మేడ్చల్, జూలై 2(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలోని బాలల బంగారు భవిష్యత్తు కోసం అధికారులు ఆపరేషన్ ముస్కాన్‌ను ప్రారంభించారు. ఆరు బృందాలతో అధికారులు ప్రత్యేక టీంగా ఏర్పడి చైల్డ్ లేబర్, అనాథ బాలలు, వీధి బాలలను గుర్తించి వారికి విముక్తి కల్పించనున్నారు. ఈ నెలాఖరు వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రధానంగా పరిశ్రమలు, స్లమ్ ఏరియాల్లో ఈ బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టి వెట్టి చాకిరి చేస్తున్న బాలలకు విముక్తి కల్పించనున్నారు. అలాగే బడి బయట ఉన్న పిల్లలను గుర్తిస్తారు. టాస్క్ ఫోర్స్ టీమ్‌లు ముందే గుర్తించిన ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి అనాథ బాలలు, చైల్డ్ లేబర్‌ను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపరుస్తారు. కమిటీ ఆదేశాల మేరకు వారిని తల్లిదండ్రులు ఉంటే వారికి అప్పగించడం లేదంటే ప్రభుత్వ శరణాలయాల్లో షెల్టర్ కల్పిస్తారు. అనాథ పిల్లలు ఉంటే వారికి చదువుతో పాటు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తారు.

శరణాలయాల్లో చేర్చేలా..

జిల్లాలో ఏర్పాటు చేసిన ఆరు అధికారుల బృందాలలో 2 టీమ్‌లు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో, 4 టీమ్‌లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తాయి. ఈ టాస్క్ ఫోర్స్ టీమ్‌లలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్, రెవెన్యూ, లేబర్ డిపార్ట్మెంట్, ఎన్జీవోల ప్రతినిధులు

మిగతా 8వ పేజీలో...

బాల కార్మికులు లేని జిల్లాగా మారుస్తాం



మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా మారుస్తాం. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా జిల్లాలో బాల కార్మికులు లేని పారిశ్రామిక వాడలుగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో పది సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. సూరారం, జవహర్‌నగర్ లాంటి ప్రాంతాలపై ఎక్కువగా దృష్టి సారిస్తాం.

-మిక్కిలినేని మను చౌదరి, కలెక్టర్

మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

» జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వాతి



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో స్వాతి

ఘట్‌కేసర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మానవ అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి(సీడీపీవో) స్వాతి సూచించారు. బుధవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీలోని ఫంక్షన్‌హాల్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రెండు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు దీనిపై అవగాహన కల్పించాలని కోరారు. అలాగే పాఠశాల విద్యార్థులకు, మహిళా సంఘాల సభ్యులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. పిల్లలు మొబైల్ వినియోగించడం వలన వచ్చే నష్టాలను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజ్వల కో ఆర్డినేటర్ సురేశ్ కుమార్, సత్తెమ్మ, మణెమ్మ, మితాశిరాజ్, భూపాల్ పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం

» రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న నవీన్ కుమార్

వికారాబాద్, జూలై 2(ఆంధ్రజ్యోతి): చిన్న స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జనరల్ మేనేజర్ మహేశ్వర్ అధ్యక్షతన పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్‌పై వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్య, పశుసంవర్ధక శాఖల అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్, రైతుల ఆదాయ వృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ వృద్ధి తదితర అంశాలపై ప్రభుత్వం యోచిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం, సాంకేతిక మద్దతు, బ్రాండింగ్, ప్యాకేజింగ్ లేబులింగ్, మార్కెటింగ్ లింకేజీస్, రుణ సదుపాయాను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ స్కీంలో భాగంగా వ్యక్తిగత యూనిట్లకు 35 శాతం రాయితీ, గరిష్ఠంగా రూ.10లక్షల వరకు సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. సమూహ ప్రాజెక్టులకు గరిష్ఠంగా రూ.3 కోట్ల వరకు రాయితీ పొందవచ్చని ఆయన వివరించారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పథకం గురించి విస్తృతంగా ప్రచారం పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా పరిశ్రమల కేంద్రాన్ని 8121009155 నంబర్ ద్వారా సంప్రదించాలన్నారు. ఈ అవగాహన సదస్సులో వ్యవసాయ, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

రూ.6.50 లక్షల మొక్కలు నాటాలి

» డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్


మాట్లాడుతున్న డీఆర్డీవో పీడీ శ్రీనివాస్

తాండూరు రూరల్, జూలై 2, (ఆంధ్రజ్యోతి): తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్, తాండూరు, పెద్దేముల్, యాలాల మండలాల్లో వన మహోత్సవం కింద 6,50,000 మొక్కలు నాటాలని డీఆర్డీవో పీడీ శ్రీనివాస్ సూచించారు. బుధవారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బషీరాబాద్ మండలం నుంచి 1.50లక్షలు, యాలాల మండలంలో 1.50లక్షలు, పెద్దేముల్ మండలంలో 1.60లక్షలు, తాండూరు మండలంలో 1.86 లక్షలు మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి మండలంలోని 5-6 గ్రామాల్లో వీఐపీ ప్లాంటేషన్ కోసం గుంతలు తవ్వి మొక్కలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆ గ్రామానికి ఎమ్మెల్యే లేదా ఎంపీ లేదా కలెక్టర్ ఆకస్మికంగా వచ్చి మొక్కలు నాటుతామంటే వారికి అవకాశం కల్పించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు ఒక రోజుకు రూ.307 కూలీ అందే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో ఏపీడీ సరళ, తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

భద్రత మరిచి.. వెలుగులు పంచి

● ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్న మున్సిపల్ విద్యుత్ సిబ్బంది

తాండూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): వారు వీధులకు విద్యుత్ వెలుగలు వచ్చేలా చూస్తారు. అయితే స్తంభాలకు లైట్లు వేసే క్రమంలో వారు భద్రత ప్రమాణాలను పాటించక ప్రాణాల మీదకు తెచ్చుకునే పరిస్థితిని ఉంది. మునిసిపల్ ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన సిబ్బంది స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేస్తూ లైట్లను నిత్యం వెలిగేలా చేస్తున్నారు. తాండూరు మున్సిపాలిటీలోని 36వార్డుల్లో మునిసిపల్ ఎలక్ట్రీషియన్లు సిబ్బంది ఎలాంటి రక్షణ వస్తువులైన బెల్టు గానీ, హెల్మెట్ గానీ ధరలించకుండానే విద్యుత్ పనులు చేస్తున్నారు. గతంలో హైదరాబాద్ రోడ్డులో ఒక కాంట్రాక్ట్ ఉద్యోగి రక్షణ వస్త్రాలు ధరించక విద్యుత్ షాక్ కొట్టి చనిపోయాడు. తగిన రక్షణ పరికరాలు లేకుండానే పనులు విద్యుత్ పనులు చేస్తే ప్రాణాలకు ప్రమాదమే. కార్మికులకు సేఫ్టీ పరికరాల పేరిట రూ.లక్షలు ఖర్చు చేస్తున్నా పరికరాలు మాత్రం కార్మికులకు ఇవ్వడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తాండూరు మున్సిపాలిటీలో రక్షణ పరికరాలు పెట్టుకోకుండానే కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి ఎలాంటి బీమా కూడా లేదు. ఈ విషయమై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.


రక్షణ పరికరాలు, వస్త్రాలు ధరించకుండానే కరెంటు పనులు చేస్తున్న ఎలక్ట్రికల్ సిబ్బంది

సార్.. దుర్వాసన వస్తోంది.. పరిష్కరించండి

తాండూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): పాఠశాల పక్కన ఉన్న హోటల్ నుంచి దుర్వాసన వస్తోందని, చర్యలు తీసుకొని హోటల్‌ను తొలగించాలని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ఉపాధ్యాయులు మున్సిపల్ అధికారులను కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ నరేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. హోటల్‌లో రోజంతా వంట చేస్తున్న సమయంలో వచ్చే వాసనతో విద్యార్థులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారన్నారని, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.


అధికారికి ఫిర్యాదు చేస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ కాన్ఫరెన్స్‌కు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్


లావణ్యదేవేందర్‌యాదవ్ డోలి రవీందర్

కొత్తూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సీఅండ్‌డీఎంఏ, పార్లమెంట్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 3, 4 తేదీల్లో హర్యాణలోని గురుగ్రామ్‌లో నిర్వహించే జాతీయ కాన్ఫరెన్స్‌కు కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్, వైస్ చైర్‌పర్సన్ డోలి రవీందర్ తరలివెళ్లారు. తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఆహ్వానం మేరకు వారు కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు వెళ్లారు. జీహెచ్‌ఎంసీ, జీవీఎంసీ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు, రాష్ట్రంలోని ఆయా మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఆహ్వానం అందినట్లు సమాచారం. 'ప్రజాస్వామ్యం, దేశ నిర్మాణంలో స్థానిక సంస్థల పాత్ర' అంశాలపై రెండు రోజుల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

కిచెన్‌షెడ్ నిర్మించాలని వినతి

బషీరాబాద్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కిచెన్‌షెడ్ అధ్వానంగా ఉండటంతో నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారని రెడ్డి ఘణాపూర్ జడ్పీ పాఠశాల ఉపాధ్యాయుడు రవికాంత్ బుధవారం ఎంపీడీవో విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఏళ్ల తరబడి పాత గదిలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు భోజనం వండిపెడుతున్నారు. గది శిథిలావస్థకు చేరి పైకప్పు ఉరుస్తోందని, ఇక్కడ 120 మంది విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే కిచెన్ షెడ్ మంజూరు చేయాలని కోరారు. ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఎంపీడీవో చెప్పారు.


ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న రవికాంత్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు నగదు రహిత ఆరోగ్య కార్డులివ్వాలి



ధారూరు బాలుర పాఠశాలలో సభ్యత్వ రసీదులు అందజేస్తున్న తపస్ నాయకులు

ధారూరు, జూలై2(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయులకు నగదు రహిత ఆరోగ్యకార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా అధ్యక్షుడు కె.అంజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని పలు పాఠశాలల్లో నాయకులు సభ్యత్వ అభియాన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలపై ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం నాయకులు ఉపాధ్యాయులకు సంఘం సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమాల్‌రెడ్డి, మండల శాఖ బాధ్యులు రాజు, బాలరాజ్, విజయ్, రాజకుమార్, సంతోస్ కుమార్, అంజిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన హక్కుల సాధన కోసమే ఎల్‌హెచ్‌పీఎస్

పరిగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): మా తండాల్లో.. మా రాజ్యం సాధన కోసం లంబాడా హక్కుల సాధన సమితి ఆవిర్భవించిందని సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్‌నాయక్ అన్నారు. ఎల్‌హెచ్‌పీఎస్ 28వ ఆవిర్భావ వేడుకలను బుధవారం పరిగి పాలకేంద్రంలో కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ... ఎల్‌హెచ్‌పీఎస్ పోరాట ఫలితంగానే ప్రభుత్వం తండాలను పంచాయితీలుగా ఏర్పాటు చేసిందని తెలిపారు. గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్‌లు కూడా సాధించుకున్నామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న గిరిజనుల హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్, కార్యదర్శి కె.రవీందర్, బాలకృష్ణ, ఎరన్‌పల్లి శ్రీనివాస్, సత్తయ్య, రఘురామ్, రాములు, వెంకట్ పాల్గొన్నారు.


కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకుంటున్న నాయకులు

నిబంధనల మేరకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలి

బషీరాబాద్, జూలై 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నింబంధనల మేరకే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేలా పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని బషీరాబాద్ ఎంపీడీవో విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ షేక్ హుస్సేన్ అన్సారి ఇళ్ల నిర్మాణ కొలతలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీవో జయకర్ పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న అధికారులు

పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్

మహేశ్వరం, జూలై 2(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలను చైతన్య పర్చడంలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్ అన్నారు. బుధవారం మండలంలోని మొహబ్బత్‌నగర్‌లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పరిసరాల పరిశుభ్రతను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్షాకాలం కావడంతో గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. గ్రామాల్లో పైప్‌లైన్ల లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లను నిర్దేశిత సమయంలోపు పూర్తిచేసుకునేలా, నిబంధనల మేరకు కట్టుకునేలా లబ్ధిదారులకు సూచించాలన్నారు. కర్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న సురేష్‌మోహన్

హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

చేవెళ్ల, జులై 2(ఆంధ్రజ్యోతి): హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, పీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొంతు రామ్మోహన్ అన్నారు. చేవెళ్లలోని ఓ కన్వెన్షన్ హాలులో బుధవారం ఆయన నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యలతో కలిసి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఎల్బీ స్టేడియంలో జులై 4న బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న బొంతు రామ్మోహన్

నారాయణలో పుస్తకాల దందాపై దాడులు

తాండూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నారాయణ స్కూల్ అక్రమంగా నిల్వ ఉంచి పుస్తకాలను విక్రయిస్తుండడంతో ఎంఈఓ వెంకటయ్య ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. నారాయణ స్కూల్ వెనుకభాగంలో స్కూల్‌కు ఆనుకొని ఉన్న రూమ్‌లో బుక్స్ పెట్టి విక్రయిస్తున్నారని డీఈవోకు ఫిర్యాదులు అందాయి. డీఈవో ఆదేశాల మేరకు ఎంఈఓ తనిఖీ చేసి పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, ఇతర మెటీరియల్‌ను సీజ్ చేశారు. గత వారం చైతన్య హైస్కూల్ రూ.4 లక్షల విలువైన బుక్స్, నోట్ బుక్కులను సీజ్ చేసిన విషయం తెలిసిందే. పుస్తకాల అక్రమ దందాపై ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఎంఈఓ తెలిపారు.

తూంకుంట కమిషనర్‌గా జ్యోతి బాధ్యతల స్వీకరణ



శామీర్‌పేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూంకుంట మున్సిపల్ కమిషనర్‌గా ఎంఎన్ఆర్ జ్యోతి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు కమిషనర్‌గా పనిచేసిన వెంకటగోపాల్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు హైదరాబాద్‌లోని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) కార్యాలయానికి బదిలీ అయ్యారు. సీడీఎంఏ కార్యాలయంలో పనిచేస్తున్న జ్యోతి ప్రమోషన్‌పై తూంకుంట కమిషనర్‌గా వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, సిబ్బంది కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

పెండింగ్ వేతనాలివ్వాలి

బొంరాస్‌పేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బొంరాస్‌పేట్ మండల పరిధిలోని పంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని బుధవారం ఎంపీడీవో వెంకన్‌గౌడ్, ఎంపీవో రవి నాయక్‌కు వినతిపత్రం అందించారు. గుర్తింపు కార్డులు, గ్రీన్‌చాలెంజ్ ద్వారా నేరుగా వేతనాలు, జీవో నం.51 రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్, నర్సింహులు, అనురాధ, తిరుపతయ్య, నర్సింహులు, శంకర్, రుక్యానాయక్, రాజు, బాబయ్య, యాదయ్య పాల్గొన్నారు.

వర్షం.. రైతన్న హర్షం



అయినెల్లి శివారులో కళకళలాడుతున్న పత్తి చేను

మొక్కలు ఊపిరిపోసుకున్నాయి



పత్తి మొలకలు వచ్చినప్పటి నుంచి వర్షాలు లేవు. దీంతో మొక్కలు వాడుముఖం పట్టాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు జీవం పోసుకున్నాయి. మృగశిర కార్తె సమయంలో ఆశతో విత్తనాలు విత్తుకున్నాం. అదును దాటుతున్నా వర్షం జాడలేకపోవడంతో ఆందోళనకు గురయ్యాం. ఇప్పుడు కాస్త ఉపశమనం కలిగింది.

- ఉడిమేశ్వరం గోపాల్‌రెడ్డి, రైతు, గోనూరు

- వర్షాలతో ఊపిరి పోసుకున్న పంటపొలాలు
- కనువిందు చేస్తున్న పత్తి చేన్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

తాండూరు రూరల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కురుస్తున్న వర్షాలతో రైతుల మోముల్లో ఆశలు చిగురించాయి. మొన్నటివరకు వర్షాలు లేక వాడుతున్న మొక్కలు పడుతున్న వానలకు ఊపిరిపోసుకున్నాయి. ఈ ఏడాది రుతుపవనాలు వారం ముందుగా రావడం.. వర్షాలు కురవడంతో రైతులు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం విత్తనాలు విత్తుకున్నారు. తీరా మొలకలొచ్చే దశలో వరుణుడు మొఖం చాటేయడంతో మొక్కలు వాడిపోయే దశకు చేరుకున్నాయి. దీంతో దిగాలు చెందిన రైతులకు ఈ వర్షం ఊపిరిపోసింది. పంట పొలాలు జీవం పోసుకొని కళకళలాడుతున్నాయి. తాండూరు మండలం ఐనెల్లి, కోటబాస్పల్లి, జినుగుర్తి, సంకిరెడ్డిపల్లి, ఉద్దండాపూర్ తదితర గ్రామాల్లో కంది 13,900 ఎకరాలు, పెసర 1,500, పత్తి తొమ్మిది వేల ఎకరాలు, సోయాబీన్ తదితర పంటలు సాగవుతున్నాయి. కురుస్తున్న వర్షాలతో పంటలు కళకళలాడుతున్నాయి. పంటపొలాలు పచ్చదనాన్ని సంతరించుకుంటున్నాయి. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



గోపాల్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, తదితరులు

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

తాండూరు రూరల్, జూలై 2, (ఆంధ్రజ్యోతి): సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి పదవీ విరమణను పురస్కరించుకొని బుధవారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో తాండూరులో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఉపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు జొన్నల వినోద్‌కుమార్, కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, ఎంఈవో వెంకటయ్యగౌడ్, పీఆర్టీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు దర్శిది వెంకట్‌రాంరెడ్డి, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, నాగప్ప, నర్సింహారెడ్డి, సీహెచ్ రాములు, అమ్మ ఆదరణ కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మి, సునిత, సంగీత, మహాలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్యనాథ్, గోపాల్, శ్రీనివాస్, అన్నపూర్ణ, మల్లీశ్వరి, భాగ్యలక్ష్మి, నాగమణి, ఉషారాణి, రాఘవేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను కలిసిన డీఎంహెచ్‌ఓ



ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న లలిత

తాండూరు/పరిగి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నూతనంగా నియమితులైన వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలిత బుధవారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డిని వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు డాక్టర్ లలితకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో వైద్య సేవలను మెరుగుపరుచాలని ఆమెకు సూచించారు. వైద్య సేవల్లో జిల్లాలను అగ్రభాగాన నిలపాలన్నారు.

మా పారితోషికం ఇవ్వరా?

(5వ పేజీ తరువాయి)

ఇతర ఖర్చుల్లో భాగంగా కొత విధిస్తామని అధికారులు చెబుతుండటం గమనార్హం. సుమారు వీరందరికి రూ. 6లక్షల డబ్బులు రావాల్సి ఉండగా వాటిలో రూ.లక్ష కొత విధిస్తామని చెబుతున్నారు. వారం రోజుల్లో డబ్బులు చెల్లించకుంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం ఇది జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్య అని తమకు డబ్బులు రాగానే చెల్లిస్తామని చెబుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



కంప్యూటర్ ఆపరేటర్లకు డాటా ఎంట్రీ రెమ్యూనరేషన్ చెల్లించాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులకు పంపించాం. డబ్బులు రాగానే చెల్లిస్తాం. ఈ విషయాన్ని ఆపరేటర్లకు కూడా వివరించాం. ఉన్నతాధికారుల దృష్టికి కూడ ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నాం. త్వరలోనే వస్తాయని ఆశిస్తున్నాం.

-నరేందర్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్, తాండూరు

ఆర్థికసాయం అందజేత

కులకచర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాల్విడ్ గ్రామానికి చెందిన ల్యాగల చిన్న హన్మయ్య(65) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి రూ.2500, బ్లాక్ బీ అధ్యక్షుడు భరత్‌కుమార్ రూ.5వేలు ఆర్థికసాయం అందించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మొగులయ్య, మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, కొండయ్య, మాజీ సర్పంచ్ రాములు పాల్గొన్నారు.

పేదలకు అల్పాహారం

తాండూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తాండూరు ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో బుధవారం దినసరి కూలీలు, పేదలకు అల్పాహారం అందించారు. ప్రతి వారం శాంతిమహల్ చౌరస్తాలో అల్పాహారాన్ని అందిస్తున్నట్లు గురుస్వామి హన్మయ్యగౌడ్ తెలిపారు. ఖాంజాపూర్ వెంకట్‌రెడ్డి స్వామి కుమారుడు నర్సింహారెడ్డి జన్మదినం సందర్భంగా అల్పాహారం దానం చేసినట్లు పేర్కొన్నారు. రాత్రి పడిపూజ వైభవంగా నిర్వహించారు.

ఊరూరా ఎమ్మార్పీఎస్ జెండా ఎగరేద్దాం



పెద్దేముల్: మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పెద్దేముల్/దోమ/నవాబుపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 7న ఊరూరా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరేద్దామని సంఘం జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అలుపెరగని పోరాటం చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రాజ్, నర్సింహులు, శ్రీను, రాజు, వెంకట్, దర్శిది లక్ష్మప్ప పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు

దోమ మండల వ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాలను ఈ నెల 7న ఆవిష్కరించనున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు బొంపల్లి వెంకటేశ్ తెలిపారు. బొంపల్లి గ్రామంలో జెండా దిమ్మెను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్షుడు మల్లేశ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కార్య నిర్వాహక సభ్యుడు నర్సింహులు, సలహాదారుడు జంగయ్య పాల్గొన్నారు.

వేడుకలను జయప్రదం చేయాలి

ఎమ్మార్పీఎస్ నవాబుపేట మండల నాయకులతో సంఘం జిల్లా ఇన్‌చార్జి ప్రశాంత్ సమావేశం నిర్వహించారు. 30 ఏళ్ల పోరాట ఫలితంగా మాదిగ రిజర్వేషన్లు సాధ్యమయ్యాయన్నారు. నాయకులు చంద్రశేఖర్, పరమానందం, రత్నం, చంద్రం, రవికుమార్, సుభాష్, సుధాకర్, కృష్ణ, బద్రి పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ స్థలంలో నిర్మాణాలొద్దు

కులకచర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పీరంపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయ స్థలంలో ఇంటి నిర్మాణానికి ఎవరికీ అనుమతి ఇవ్వరాదని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి బుధవారం ఫిర్యాదు చేశారు. గతంలో హనుమాన్ ఆలయ స్థలం ఇచ్చారని, అందులో దేవాదాయ శాఖ నిధులతో ఆలయ నిర్మాణం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. వారే ఇప్పుడు ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మించి ఆలయంలోకి వెళ్లకుండా చేస్తున్నారని, ఇప్పుడు ఏకంగా ఇంటి నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

సమ్మెను జయప్రదం చేయాలి

కీసర, జూలై2(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ఈనెల 9వ తేదీన జరగనున్న కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు జయప్రద పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం మండల వైద్యాధికారి మనుజారెడ్డికి సమ్మె నోటీస్ అందజేశారు.

ఆపరేషన్ ముస్కాన్ షురూ

(5వ పేజీ తరువాయి)

సభ్యులుగా ఉంటారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన ఉద్దేశం అనాథలుగా జీవితాన్ని సాగిస్తున్న పిల్లలు, వివిధ పరిశ్రమలు, దుకాణాలు, హోటళ్లు, ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న బాల కార్మికులను, అక్రమంగా రవాణా అవుతున్న బాల బాలికలు, భిక్షాటన చేస్తూ జీవిస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం లేదా ప్రభుత్వ శరణాలయాల్లో వారికి ఆశ్రయం కల్పించడం. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం ఇటీవల కలెక్టరేట్‌లో కలెక్టర్, రాష్ట్ర బాలల హక్కుల కమిటీ సభ్యురాలు జిల్లాలోని సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. బాలల బంగారు భవిష్యత్తు కోసం చేపట్టాల్సిన ప్రణాళికపై వారు వివిధ శాఖల అధికారులకు సలహాలు, సూచనలు చేశారు.

ఇతర రాష్ట్రాల నుంచి..

నగరం చుట్టూ విస్తరించి ఉన్న మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వారు లక్షలాది మంది ఉపాధి కోసం వలస వస్తుంటారు. ఇక్కడ అధిక సంఖ్యల పరిశ్రమలు ఉండటం, స్లమ్ ప్రాంతాలు కూడా ఎక్కువగా ఉండటంతో ఇతర రాష్ట్రాలకు చెందిన చిన్నారులు పరిశ్రమలు, హోటళ్లు వంటి వాటిల్లో బాల కార్మికులుగా ఎక్కువగా ఉండే అవకాశాలున్నాయి. రాష్ట్రంలోనే ఈ జిల్లాలో ఎక్కువగా బాల కార్మికులు ఉండే అవకాశం ఉంది. అధికారులు బాల కార్మికులను గుర్తించి వారికి విముక్తి కల్పించి మంచి భవిష్యత్తు కల్పించే విధంగా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

చౌడాపూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల మండలంలోని పుట్టపహడ్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బ్యాగరి వెంకటేశ్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసి పది రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు దుండగులను పట్టుకోవడంలో పోలీసులు విఫలం అయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



అపూర్వ సమ్మేళనం

కీసర, జూలై 2(ఆంధ్రజ్యోతి): కీసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బుధవారం కీసరలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా మృతి చెందిన తోటి మిత్రుల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా కీసరకు చెందిన బ్రహ్మచారి అనే మిత్రుడి కుటుంబానికి రూ.72 వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు ఆట, పాటలతో సందడి చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



యాలాలలో ముగ్గు పోస్తున్న నాయకులు

యాలాల/దుద్యాల/మోమిన్‌పేట్/కొడంగల్ రూరల్/చౌడాపూర్, జూలై 2, (ఆంధ్రజ్యోతి): యాలాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముగ్గు పోశారు. బుధవారం మండల కేంద్రంలోని కంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ జి.శ్రీనివాస్, అధికారులు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు మోహిజ్, గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శేఖర్, సంకారం లాలు, దూస చంద్రశేఖర్, మాజీ వార్డు సభ్యులు బసంతి, హన్మంతు, రమేష్, రాజు పాల్గొన్నారు.

దుద్యాల మండలంలో..

మండలంలోని హకీంపేట్, కుదురుమళ్ల గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూర్ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సంజీవ్‌రెడ్డి, అనిత, రఘుపతి, జనార్ధన్ గౌడ్, లాలప్ప, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

మోమిన్‌పేట్ మండలంలో..

మోమిన్‌పేట్ మండలంలోని ఎన్కెపల్లి గ్రామంలో లబ్ధిదారులు మౌనిక, దాసోజీ, సుశీలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. పశు వైద్యాధికారి గీత, హౌసింగ్ ఏఈ సిరాజ్ మాట్లాడుతూ గ్రామంలో 19 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతమ్మ, కారోబార్ విఠల్ రెడ్డి, రత్నయ్య, నాయకులు మహిపాల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, నర్సింహులు, చంద్రయ్య పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు ప్రొసిడింగ్‌లు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారం అవుతుందన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్లను మంజూర్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్, కాంగ్రెస్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, నరేందర్, అంజిలప్ప, మహేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

చౌడాపూర్‌లో..

చౌడాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు ప్రొసీడింగ్స్ అందించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సలీమ్, రాము, మన్యం, చెన్నయ్య, యాదయ్య, శ్రీను, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

అనంతగిరి అడవిలో వ్యక్తి ఆత్మహత్య

వికారాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన అనంతగిరి అటవీ ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా గోపాల్‌పూర్ మండలం ఏరుట్ల గ్రామానికి చెందిన రమేశ్(32) హైదరాబాద్‌లో ఒక కంపెనీలో ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం స్నేహితులతో అనంతగిరికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు. తర్వాత రమేశ్‌కు స్నేహితులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో స్నేహితులు కుటుంబ సభ్యులకు తెలిపారు. అనుమానంతో కుటుంబ సభ్యులు మంగళవారం అనంతగిరికి చేరుకుని పార్కింగ్‌లో రమేశ్ కారును గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు రమేశ్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా బుధవారం అడవి ప్రాంతంలో వెళ్లి చూడగా రమేశ్ ఓ చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయి ఉన్నాడు. అతడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

బొంరాస్‌పేట్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన బొంరాస్‌పేట్ మండలంలో జరిగింది. మండలంలోని రేగడిమైలారం గ్రామానికి చెందిన గొల్ల మల్లప్పకు చెందిన గేదె రోజు మాదిరిగా పొలం దగ్గర మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ దాదాపు రూ.70వేలు ఉంటుందని, ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించాలని బాధిత రైతు వేడుకున్నాడు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

మూడుచింతలపల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): పేకాట స్థావరంపై శామీర్‌పేట్, మేడ్చల్ ఎస్‌వోటీ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి 20 మందిని అదుపులోకి తీసుకున్న ఘటన శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తూంకుంట మున్సిపల్ పరిధిలోని బొమ్మరాశిపేట్‌లోని ఏ అండ్ ఏ స్కైరిసార్టులో కొందరు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో మేడ్చల్ ఎస్‌వోటీ, శామీర్‌పేట్ పోలీసులు దాడులు నిర్వహించారు. మద్యం సేవిస్తూ పేకాట ఆడుతున్న 20 మందిని అదుపులోకి తీసుకొని రూ.లక్షా 83 వేల నగదు, 20 సెల్‌ఫోన్లు, 9 కార్లు, 10 పేక సెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి



అల్లాపూర్‌లో బోరు వేయిస్తున్న దృశ్యం

కులకచర్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ మండల అధ్యక్షుడు గుడాల వెంకటేశ్ అన్నారు. బుధవారం మండలంలోని అల్లాపూర్ గ్రామంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రహ్లాద్‌రావు ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి నిధులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఆశీర్వదిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పోమాల నరేశ్, వెంకటేశ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేశ్, బిచ్చన్న, గాదె మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యుల వివరాలు సేకరించాలి

పరిగి/చౌడాపూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించాలని ఎంపీడీవో ఎంఏ కరీం అన్నారు. బుధవారం పరిగిలో ఉల్లాస్ మొబైల్ యాప్‌పై డీఆర్‌డీఏ సిబ్బంది సీసీలు, వీవోఏలు, సీఆర్‌పీలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉల్లాస్ యాప్‌లో నిరక్షరాస్యుల వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో గోపాల్, ఏపీవో శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

చౌడాపూర్‌లో..

అక్షరాస్యతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా చౌడాపూర్ మహిళా సమాఖ్య భవనంలో సమావేశం నిర్వహించారు. నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంఈవో రాంచందర్ సూచించారు. సెర్ప్ సిబ్బంది, ఏపీఎం, సీఆర్‌పీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అనర్హులకు ఇళ్ల కేటాయింపుపై ఆగ్రహం

బషీరాబాద్, జూలై 2(ఆంధ్రజ్యోతి): అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారంటూ సీపీఎం ఆధ్వర్యంలో పలువురు ఎక్మాయి గ్రామస్తులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను పేదలకు ఇవ్వకుండా కాంగ్రెస్ లీడర్లు పంచుకున్నారని మండిపడ్డారు. ఇళ్ల విషయంలో పేదల నుంచి డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. ఎక్మాయిలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని, ఎమ్మెల్యే స్పందించి అర్హులకే ఇళ్లు దక్కేలా చూడాలన్నారు. లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ షాహిదాబేగంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, నాయకులు సురేష్, వెంకటేష్, గ్రామస్తులు గజలప్ప, లక్ష్మి పాల్గొన్నారు.

కొత్త ఫీడర్ ఏర్పాటు పనులు పూర్తి

పరిగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఏళ్ల క్రితం ఉన్న విద్యుత్ లైన్ల స్థానంలో కొత్త పనులు చేపడుతున్నామని పరిగి విద్యుత్ శాఖ ఏఈ హరికృష్ణ తెలిపారు. బుధవారం పరిగి నుంచి శ్రీనివాస్ స్టీల్ వైపు వెళ్లే విద్యుత్‌లైను పనులను పూర్తి చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు కొత్త ఫీడర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

తాండూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి, పొడి చెత్తను వేరు చేసి సిబ్బందికి అందించాలని బుధవారం మెప్మా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. పాత తాండూరులోని 14వ వార్డులో వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో టీఎంసీ రాజేంద్రప్రసాద్, మాజీ కౌన్సిలర్ బొంబీన, ఎన్విరాల్‌మెంట్ ఇంజినీర్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

నేటి నుంచి బీఎల్‌వోలకు శిక్షణ

శామీర్‌పేట/కొడంగల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ నియోజకవర్గంలోని బీఎల్‌ఓల(బూత్ లెవల్ ఆఫీసర్)కు గురువారం నుంచి ఈ నెల 9వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరి రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. శామీర్‌పేట మండలం తూంకుంటలోని విశ్వవిశ్వాని మేనేజ్‌మెంట్ కళాశాలల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్డీఓ, ఈసీఐ, సీఈఓలు బీఎల్‌ఓలకు ఆరు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

కొడంగల్ పరిధిలో..

ఎన్నికల సిబ్బందికి గురువారం కొడంగల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, 8న బొంరాస్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో, 10న దౌల్తాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. మాస్టర్ ట్రైనర్స్ రవికుమార్, అబ్దుల్ హక్, క్రాంతికుమార్, సాయిలు, భీమయ్య, బుడ్డయ్య శిక్షణ ఇస్తారని వెల్లడించారు.

గ్రామ దేవతలకు పూజలు



పెద్దమ్మ తల్లికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

మర్పల్లి, జూలై 2(ఆంధ్రజ్యోతి): కొద్ది రోజులుగా వర్షాలు లేక రైతులు, ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో రెండు రోజులుగా కురుస్తున్న వానలతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మర్పల్లిలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రజలు జలాభిషేకం నిర్వహించారు. ఈ వర్షాలు పంటలకు జీవం పోశాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించారు. మున్ముందు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగుండాలని తల్లిని వేడుకున్నారు.

పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి



తరగతి గదిలో వాన నీటి వద్ద టీచర్లు, విద్యార్థులు

మోమిన్‌పేట్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవరంపల్లి ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. తేలిక పాటి వర్షాలకే తరగతి గదుల్లో వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు, టీచర్లు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ బుధవారం పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. పాత బడిన ఈ పాఠశాల భవనానికి మరమ్మతులు చేయించాలని అధికారులను కోరారు.

ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలను

పట్టుకున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



పాఠశాలలో విక్రయిస్తున్న పుస్తకాలతో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

యాచారం, జూలై 2(ఆంధ్రజ్యోతి): యాచారంలోని పుడమి పాఠశాల యాజమాన్యం పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులను విక్రయించడం నిబంధనలకు విరుద్ధం అని ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి విప్లవ్‌కుమార్ అన్నారు. బుధవారం పాఠశాలలో అమ్ముతున్న పుస్తకాలను పట్టుకున్నారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువకు విక్రయిస్తున్నారన్నారు. ఈ విషయంలో అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వరుణ్, రోహిత్, అజయ్. భరత్ ఉన్నారు. ఈ విషయమై ఎంఈవో పాండురంగారెడ్డిని స్పందన కోరగా ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేటుకు పుస్తకాలు, విక్రయిస్తే తాము చర్యలు తీసుకుంటామన్నారు. అయితే స్కూలులో ఎమ్మార్పీకే విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి



నజ్దిక్‌సింగారంలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏసీపీ కేపీవీ రాజు

యాచారం, జూలై 2(ఆంధ్రజ్యోతి):నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని, ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు చెప్పారు. బుధవారం నజ్దిక్‌సింగారంలో సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఏసీపీ మాట్లాడుతూ.. ప్రతి వాడలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు యువత ముందుకురావాలన్నారు. ఇటీవల చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితులను సీసీ కెమెరాల్లోని ఫుటేజీల ద్వారానే పట్టుకున్నట్లు తెలిపారు. ఆలయం వద్ద సీసీ కెమెరా ఉండి ఉంటే నేడు దొంగలు పట్టుబడే వారన్నారు. కార్యక్రమంలో యాచారం సీఐ నందీశ్వర్‌రెడ్డి, ఎస్సై మధు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు శ్రీశైలం, పాండురంగారెడ్డి, వి.రవీందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహం ధ్వంసం

- నిందితులను శిక్షించాలని హిందూ సంఘాల రాస్తారోకో



ధ్వంసమైన దేవుడి శిలా విగ్రహం

వికారాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి దుండగులు హనుమాన్ ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసంచేసిన ఘటన వికారాబాద్‌లో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీ సమీప ఐటీఐ కాలేజీ ఆవరణలో ఉన్న హనుమాన్ ఆలయంలో మంగళవారం రాత్రి హనుమంతుడి శిలా విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. బుధవారం ఉదయం హిందూ సంఘాల నాయకులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. పోలీసులకు సమాచారమిచ్చి కళాశాలలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. విగ్రహంపై దాడిని ఖండిస్తూ సంఘాల నాయకులు రోడ్డుపై బైఠాయించారు. నిందితులను పట్టుకోకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కొందరు కావాలనే విగ్రహాన్ని ధ్వంసం చేశారని, హిందువుల మనోభావాలను దెబ్బతీసి మత చిచ్చుపెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయంలోని విగ్రహాన్ని ధ్వంసం చేయడం ఏమాత్రం క్షమార్హం కాదన్నారు. ఆలయానికి వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ భీమ్‌కుమార్‌లు చేరుకొని వివరాలు సేకరించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఆందోళనకారులకు వారు హామీ ఇచ్చారు.

ఆలయంలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు →



భరోసా లేని బతుకులు

ఫ్యాక్టరీల్లో తరచూ ప్రమాదాలు.. తనువు చాలిస్తున్న కార్మికులు



నందిగామలోని అలైన్ పరిశ్రమ అగ్నిప్రమాదం (ఫైల్)

- పాశమైలారం, మేడ్చల్ పారిశ్రామికవాడ ఘటనలతో ఉలిక్కిపడిన శ్రామికులు
- కర్మాగారాల్లో భద్రతాప్రమాణాలు పాటించని యాజమాన్యాలు
- కార్మికుల రక్షణపై పట్టించుకోని లేబర్ అధికారులు
- పదేళ్లలో షాద్‌నగర్ ప్రాంత ఫ్యాక్టరీల్లో 74 మంది కార్మికుల మృతి
- పరిగి ప్రాంత పరిశ్రమల్లో 30మందికిపైగా మృత్యువాత

షాద్‌నగర్/పరిగి, జూలై2(ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమ ప్రమాదంలో పదుల సంఖ్యలో కార్మికులు మృతిచెందడం, మేడ్చల్ జిల్లా పారిశ్రామికవాడలో బాయిలర్ పేలిన ఘటనలతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ బతుకులకు భరోసా లేదంటున్నారు. పరిశ్రమల్లో భద్రతాప్రమాణాలు పాటించడం లేదని వాపోతున్నారు. ఉపాధి కోసం వలసొచ్చి పనిచేస్తోంటే పరిశ్రమల్లో చోటుచేసుకుంటున్న ప్రమాదాలతో తమ బతుకులు చితికి, కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో 300 పరిశ్రమలు

షాద్‌నగర్ నియోజకవర్గ పరిధి ఫరూఖ్‌నగర్, కొత్తూరు, నందిగామ, కొందుర్గు, కేశంపేట మండలాల్లో 300పైగా పరిశ్రమలున్నాయి. వాటిల్లో 35వేల మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు. బతుకువేటలో ప్రమాదకరంగా పనిచేస్తున్నామని కార్మికులు చెబుతున్నారు. భద్రతా ప్రమాణాలు పాటించడంలో గానీ, కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందించడంలో గానీ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు హల్‌చల్ చేసే అధికారులు ఆ తర్వాత పరిశ్రమల్లో రెగ్యులర్‌గా తనిఖీలు చేయరు. కార్మికుల రక్షణపై వారు ఏమాత్రం పట్టించుకోరనే ఆరోపణలున్నాయి. కాలం తీరిన మిషన్ల మధ్య కార్మికులు పనిచేస్తున్నారు. స్టీల్ పరిశ్రమల కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. వాటిల్లో వందల డిగ్రీల ఉష్ణోగ్రతలతో ఉండే బాయిలర్లు, రియాక్టర్లు ఉంటాయి. వీటిని తరచూ పరీక్షించి వాటిల్లో వాడుతున్న రసాయనాలు సరైన మోతాదులో ఉన్నాయా? లేవా? అనే విషయాన్ని పరిశ్రమల ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలి. నిబంధనల ప్రకారం లేని మిషనరీలను యాజమాన్యంతో వెంటనే మార్పించే బాధ్యత అధికారులదే. అయితే కార్మిక శాఖ అధికారులు వీటి గురించి పెద్దగా పట్టించుకోకపోడం లేదు. అందుకే పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కార్మికులు చెబుతున్నారు.

పదేళ్లలో 74 మంది కార్మికుల మృతి

షాద్‌నగర్ నియోజకవర్గంలో గత పదేళ్లలో 74మంది కార్మికులు మృతి చెందారు. అయినా ఫ్యాక్టరీల్లో కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదు. పరిశ్రమల్లో మంటలార్పే సిలిండర్లు సైతం కాలం తీరినవే ఉంటాయని కార్మికులు చెబుతున్నారు. ఈ అంశంలో అగ్నిమాపక శాఖ అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. వివిధ ఫ్యాక్టరీల ప్రమాదాల్లో 2014లో 9 మంది, 2015లో 11, 2016లో 10, 2017లో 12, 2018లో 9, 2019లో ఇద్దరు, 2020లో 8, 2001లో ఇద్దరు, 2022లో నలుగురు, 2023లో నలుగురు, 2024లో 8మంది చొప్పున కార్మికులు మృతిచెందారు. వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా వాటి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

కానరాని 1979 కార్మిక చట్టం

పరిశ్రమల్లో ఎక్కడా కార్మిక చట్టం అమలు కావడం లేదు. కార్మికులు పరిశ్రమల్లో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి పరిహారం చెల్లింపుతో పాటు ఉపాధి కల్పించాలని చట్టం సూచిస్తుంది. కానీ పరిశ్రమల్లో ఎప్పుడైనా కార్మికులు మరణిస్తే విషయం బయటకుపొక్కకుండా వారి కుటుంబ సభ్యులకు ఎంతో కొంత డబ్బు చెల్లించి రాత్రికిరాత్రే మృతదేహాలను వారి సొంత ప్రాంతానికి తరలిస్తున్నారు. బాధితులు కేసు సైతం పెట్టకుండా యాజమాన్యాలు మేనేజ్ చేస్తున్నాయి. ఇలాంటి సంఘటనలపై తరచూ పత్రికల్లో, వార్తా చానళ్లలో ప్రచురితమైతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

చట్టాల అమలుతోనే రక్షణ

కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేస్తేనే పరిశ్రమల్లో ప్రమాదాలను, కార్మికుల మరణాలను అరికట్టొచ్చు. అది అధికారుల చర్యలతోనే సాధ్యం. కార్మికులకు యాజమాన్యాలు భద్రతా పరికరాలు అందజేయాలి. స్కిల్డ్ వర్కర్ పనిచేయాల్సిన చోట అన్‌స్కిల్డ్ లేబర్ పనిచేసినా ప్రమాదాలు చోటుచేసుకునే ఆస్కారం ఉంది. పరిశ్రమల శాఖ ఇన్‌స్పెక్టర్లు, అగ్నిమాపక శాఖ అధికారులు తరచూ ఫ్యాక్టరీలను తనిఖీ చేయాలి.

- పి.ప్రభాకర్, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్

స్టీల్, ప్లైవుడ్ పరిశ్రమల్లో పలు ఘటనలు

పరిగి సబ్ డివిజన్ పరిధిలోని పలు పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ ప్రాంతంలో స్టీల్, ప్లైవుడ్, కాటన్, విండ్ పవర్, బాయిల్డ్ రైస్ ఫ్యాక్టరీలు, మిల్లుల్లో వివిధ రాష్ట్రాల కార్మికులు పనిచేస్తున్నారు. పూడూరు మండలం సోమన్‌గుర్తి, పరిగి మండలం చిట్యాల్, లక్ష్మీదేవిపల్లి, మిర్దిలో ఇనుప పరిశ్రమలు, రాకంచర్లలో ఇతర పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడ బిహార్, ఒడిషా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వారే ఎక్కువ మంది పనిచేస్తున్నారు. లక్ష్మీదేవిపల్లి, చిట్యాల్, సోమన్‌గుర్తి పరిశ్రమల్లో ఇప్పటి వరకు చోటుచేసుకున్న ప్రమాదాల్లో పదుల సంఖ్యలు కార్మికులు మృత్యువాతపడ్డారు. గత పదేళ్ల కాలంలో ఫ్యాక్టరీల్లో సంభవించిన ప్రమాదాల్లో 30మందికిపైగా చనిపోయారు. ఐరన్ పరిశ్రమల్లో ఎగిసిపడే మంటలతో అగ్ని ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఫైర్ యాక్సిడెంట్లలో కార్మికులు మృత్యువాత పడ్డారు. కాటన్ మిల్లులు, రైస్ మిల్లులు, విండ్ పవర్ పనుల్లోనూ ప్రమాదాలు జరిగాయి. పొట్టకూటి కోసం వేరే ప్రాంతాల నుంచి వచ్చే వారే ఎక్కువ మంది ఉన్నారు. ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్న వారి కుటుంబాలకు ఎంతో కొంత డబ్బిచ్చి కేసులు మాఫీ చేయించుకుంటున్నారు. ఫ్యాక్టరీల్లో రక్షణ అంశాలపై మాత్రం యాజమాన్యాలు దృష్టిపెట్టటడం లేదు. కార్మిక శాఖ అధికారులు పట్టించుకోకపోవడం సైతం ప్రమాదాలకు మరో కారణం అని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



పరిగి ప్రాంతంలోని ఓ పరిశ్రమ

ముసురుకున్న వాన..!

(ఐదో పేజీ తరువాయి)



ఫత్తేపురం రైల్వే బ్రిడ్జి కింద చెరువును తలపిస్తున్న వరదనీరు

నిలిచిన నీరు చిన్నపాటి చెరువును తలపిస్తోంది. గడిచిన 24 గంటల్లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మంగళపల్లిలో అత్యధికంగా 57.3 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. కందుకూరు మండలం రాచులూరులో 56.8 మిల్లీమీటర్లు, దండుమైలారంలో 52.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. బాలాపూర్ ఎయిర్‌పోర్టులో 47.0 మిల్లీమీటర్లు, శంషాబాద్ మండలం పెద్ద షాపూర్‌లో అత్యధికంగా 48.0మిల్లీమీటర్లు, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తాటివనం ప్రాంతాలలో 47.0 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలో 36.5 మిల్లీమీటర్లు, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తొర్రూర్ గ్రామ పంచాయతీలో 36.3 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. శేరిలింగంపల్లి మండలం కాకతీయ హిల్స్‌లో అత్యధికంగా 34.5 మిల్లీమీటర్లు, రాజేంద్రనగర్‌లో 26.5 మిల్లీమీటర్లు, అత్తాపూర్, గండిపేటలో 22.8 మిల్లీమీటర్లు నమోదైంది. రాయదుర్గ ప్రాంతంలో 24.5 మిల్లీమీటర్లు, మొయినాబాద్‌లో 22.5 మిల్లీమీటర్లు, మొయినాబాద్ మండలం చిల్కూరు మృగవణి ప్రాంతాలలో 27.8 మిల్లీమీటర్లు, చేవెళ్లలో 17.3 వర్షం కురిసింది. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేటలో 39.8 మిల్లీమీటర్లు, ధారూరులో 38.5 మిల్లీమీటర్లు, కోట్‌పల్లిలో 38.3 మిల్లీమీటర్లు, వికారాబాద్‌లో 37.0 మిల్లీమీటర్లు, పరిగిలో 34.0 మిల్లీమీటర్లు, పూడూరులో 30.0 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్‌లో పరిధిలోని బండ్లగూడలో 37.0మిల్లీమీటర్లు, రామంతాపూర్‌లో 27.0 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది.

యాచారం మండలంలో..

యాచారం మండలంలో మంగళవారం రాత్రి జోరుగా వాన కురిసింది. నజ్దిక్‌సింగారంలో రహదారిపై, నందివనపర్తి-మేడిపల్లి గ్రామాల మధ్య వరద నీరు నిలిచి జనం తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. యాచారం మండల కేంద్రంలోని సొసైటీ సమీపంలో, చిన్నతూండ్లలో బీసీ వాడలో, మాల్‌లోని దాబాల వద్ద, యాచారంలోని నందివనపర్తి వెళ్లేదారిలో వరద నీరు పారి వాహనాదారులు అవస్థపడ్డారు. కొత్తపల్లిలో వరద నీరు ఇండ్లలోకి చేరింది. కాగా బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు చిరుజల్లులు కురిశాయి. ప్రస్తుత వర్షాలకు మండలంలోని పలు గ్రామాలలో రైతులు పత్తి, జొన్న విత్తనాలు విత్తారు.

బ్రిడ్జి కింద నిలిచిన వరదనీరు

శంకర్‌పల్లి, జులై 2(ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో మంగళవారం కురిసిన వర్షానికి పత్తేపురం రైల్వే బ్రిడ్జి కింద భారీగా వరదనీరు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మోకాళ్ల లోతు నీరు ఉండటంతో ద్విచక్ర వాహనదారులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కాగా భారీ వాహనాలు వెళ్లేందుకని గతంలో రోడ్డు భవనాల శాఖ అధికారులు బ్రిడ్జి కింద రోడ్డును తవ్వి తిరిగి రోడ్డు వేశారు. అయితే అప్పటి నుంచి చిన్నపాటి వర్షానికే వరదనీరు అక్కడ చేరి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. వేసవిలోనే బ్రిడ్జి కింద నుంచి తీగలవాగు వరకు వరదనీరు వెళ్లేందుకని ఓపెన్ డ్రైనేజీని నిర్మిస్తామన్న అధికారులు ఆ విషయాన్ని మరిచి పోయారు.

ఆశల సాగు!

(ఐదో పేజీ తరువాయి)

లోటు వర్షపాతం నమోదైంది. జూన్‌లో వర్షాలు తక్కువగా కురవడంతో ఆయా పంటల సాగు కూడా అంతంత మాత్రం గానే ఉంది. రంగారెడ్డిజిల్లాలో జూన్‌నెలాఖరు నాటికి రైతులు 28శాతం మాత్రమే రైతులు పంటలు సాగు చేశారు. వికారాబాద్ జిల్లాలో 26 శాతం, మేడ్చల్ జిల్లాలో కేవలం 8శాతం మాత్రమే పంటలు సాగు జరిగింది.

అత్యధికంగా 10 రోజులే..

రంగారెడ్డిజిల్లాలో జూన్‌లో అత్యధికంగా ఆమనగల్ మండలంలో 10 రోజుల పాటు వర్షాలు కురిశాయి. మిగతా మండలాల్లో ఎక్కడా పది రోజులకు మించి వర్షాలు పడలేదు. కేశంపేట, షాద్‌నగర్‌లలో 9 రోజుల పాటు, మహేశ్వరం, కడ్తాల్, మాడ్గుల, యాచారం మండలాల్లో 8 రోజుల పాటు వర్షాలు పడ్డాయి. శేరిలింగంపల్లి, గండిపేట, హయత్‌నగర్ మండలాల్లో అతి తక్కువగా రెండు రోజుల పాటు వర్షాలు కురిశాయి.

ఈనెల ఆరంభంలో ...

జూన్‌లో రుతుపవనాలు నిరాశపరిచినప్పటికీ జూలై ఆశాజనకంగానే కనిపిస్తోంది. రైతులు ఆశలు పెట్టుకున్న విధంగానే ఈ నెల ఆరంభంలో వర్షాలు పడుతున్నాయి. సోమ, మంగళవారం నాడు ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురిశాయి. రెండు రోజుల పాటు సగటు 20 మి.మీకు పైగా వర్షపాతం నమోదైంది. అన్ని మండలాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వానాకాలం సీజన్ ఆరంభంలో పడిన వర్షాలకు విత్తనాలు వేసుకున్న రైతులు.. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో సంతోషపడుతున్నారు. ఇంకా రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. వర్షాలు కొనసాగితే వ్యవసాయ పనులు మరింత ముమ్మరమయ్యే అవకాశం ఉంది.

రాజ్యాంగ విలువల పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం



విలేకరులతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బిక్యానాయక్

కడ్తాల్, జూలై 2(ఆంధ్రజ్యోతి):సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్ అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలు కాలరాస్తోందన్నారు. జైబాపు.. జైభీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 4న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించే కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల సమ్మేళనంపై బుధవారం కడ్తాలలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమ్మేళనానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు విలేకరుతో మాట్లాడుతూ.. సమ్మేళనానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హాజరవుతారని, 15వేల మంది గ్రామ కమిటీ అధ్యక్షులతో నిర్వహించే సమావేశంలో పార్టీ అన్ని మండలాలు, గ్రామాల అధ్యక్షులు పాల్గొని అధ్యక్షుడి సందేశాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజారంజక పాలన సాగుతోందన్నారు. ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేని విపక్షాలు ఉనికి కోసమే ప్రభుత్వంపై విషప్రచారానికి పాల్పడుతున్నాయని మండిపడ్డారు. సమావేశంలో ప్యాక్స్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, జహంగిర్‌బాబ, రామకృష్ణ, జహంగిర్ అలీ, రాజేందర్, యాదయ్యగౌడ్, జగన్, శంకర్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

పోస్టాఫీసు డబ్బు పోస్టుమాస్టర్ ఇంట్లో!

- అధికారుల తనిఖీల్లో వెలుగులోకి
- రూ.19లక్షలు నేడు జమచేయాలని ఆదేశం



విచారిస్తున్న అధికారి భూమన్న

షాద్‌నగర్, జూలై 2(ఆంధ్రజ్యోతి): పోస్టాఫీసులో ఉండాల్సి ప్రభుత్వ డబ్బు పోస్టుమాస్టర్ తన ఇంట్లో దాచుకున్న వైనం అధికారుల తనిఖీల్లో వెలుగు చూసింది. ఉద్యోగి ఇంట్లో దాచుకున్న రూ.19లక్షల డబ్బును నేటి (గురువారం)ఉదయంకల్లా పోస్టాఫీసులో జమ చేయకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు పోస్టుమాస్టర్‌ను హెచ్చరించారు. వివరాల్లోకి వెళ్లితే.. పోస్టాఫీసుల తనిఖీల్లో భాగంగా వనపర్తి పోస్టల్ డివిజనల్ సూపరింటెండెంట్ భూమన్న నేతృత్వంలో సిబ్బంది బుధవారం షాద్‌నగర్ పోస్టాఫీస్‌ను తనిఖీ చేశారు. పోస్టాఫీస్ ఆర్థిక వ్యవహారాల లెక్క చూడగా రూ.19లక్షలు పోస్టాఫీసులో లేనట్టు గుర్తించారు. పోస్టాఫీస్ డబ్బును పోస్టుమాస్టర్ ఉమామహేశ్వర్ తన ఇంట్లో దాచినట్టు గుర్తించిన అధికారి అతడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టాఫీసులో లాకర్ లేకుంటే భద్రత కోసం పోలీస్‌స్టేషన్‌లో దాచాల్సి ఉంది. కానీ పోస్ట్‌మాస్టర్ ప్రభుత్వ డబ్బును ఇంట్లో పెట్టుకోవడంపై అధికారి ఆగ్రహించారు. ఇదిలా ఉంటే తనిఖీ అధికారులు డబ్బును వెంటనే పోస్టాఫీసుకు తెప్పించకుండా ఒక రోజు గడువు ఎందుకు ఇచ్చారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రోజూ పోస్టాఫీసులో 10లక్షల వరకు జమవుతున్నట్లు అధికారులు తేల్చారు. పోస్టుమాస్టర్ తనింట్లో ఎంత డబ్బు దాచాడనే విషయం మరింత స్పష్టంగా తెలియాల్సి ఉంది.

దొంగచాటుగా మద్యం విక్రయాలు

- బండవెల్కిచర్ల వాసుల ఆగ్రహం

కులకచర్ల, జూలై 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని బండవెల్కిచర్లలో మద్యం అమ్మకాలను బంద్ చేయాలని గ్రామస్తులు తీర్మానించినా కొందరు దొంగచాటుగా అమ్ముతున్నారని మహిళలు, యువకులు బుధవారం వారిపై దాడికి యత్నించారు. గ్రామంలో మద్యం అమ్మొద్దని మంగళవారం బెల్టు దుకాణాలు, కిరాణాషాపుల యజమానులకు యువకులు, మహిళలు నోటీసులిచ్చారు. గ్రామ యువకులు మద్యానికి బానిసవుతున్నారని, కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయనే ఆవేదనతో తాము గ్రామంలో మద్యం అమ్మొద్దని తీర్మానిస్తే కొందరు దుకాణదారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. దొంగచాటుగా మద్యం విక్రయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో మద్యపాన నిషేధంపై ర్యాలీ నిర్వహించారు. ఇకపై గ్రామంలో మద్యం అమ్మితే అధికారులకే నేరుగా తెలియజేస్తామని హెచ్చరించారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పరిగి, జూలై 2(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ప్రమాదం పరిగి మండలం రంగంపల్లి శివారులో బుధవారం రాత్రి జరిగింది. మండల పరిధిలోని బాబాపూర్ గ్రామానికి చెందిన అస్లాం(44) బుధవారం రాత్రి బైక్‌పై రంగంపల్లి వైపు నుంచి పరిగికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో అస్లాం అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పరిగి ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పరిగి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.